**కథ**

**"రేయ్ విజయ్. ఇందిరా మేడమ్ వస్తున్నారు" సురేష్ అన్నాడు.**

**"అబ్బా! మేడమ్ అనకురా. నా మూడ్ అంతా పాడౌతుంది. 'ఇందిర' అను చాలు. ఆమె అలా ఒక్కో అడుగూ వేసి నడుస్తూ ఉంటే నా గుండెలపైనే నడచి వెళ్తున్నట్లుందిరా" అన్నాడు విజయ్.**

''ఆమె మొగుడు ఎవడోగాని నిజంగా అదృష్ట వంతుడురా'' మూర్తి అన్నాడు.

''అవును మరి. అంత అందాల్ని రోజూ చూసే అదృష్టం కల్గిగిన ఏకైక వ్యక్తి అతడే కదా'' సురేష్ అన్నాడు.

''ఇంతకూ ఇందిర కొలతలు మీలో ఎవడైనా చెప్పగలడా'' విజయ్ మిత్రులను అడిగాడు. తెలియదని చెప్పారు అందరూ.

''నీ... జిలుగు పైట నీడలోన నిలువనీ, నన్ను నిలువనీ'' అంటూ విజయ్ పాట పాడాడు. అతని వైపు సీరియస్‌గా చూసి వెళ్ళిపోయింది ఇందిర.

''గురూ ఆ పైట చాటున తల దాచుకొనే అదృష్టం లేకపోయినా పైట చాటు అందాల్ని చూసే అదృష్టం కూడా మనకు లేదా'' సురేష్ అన్నాడు.

# దేవతలారా క్షమించండి

''నీకు తెలుసా?'' విజయ్‌ని అడిగాడు మూర్తి.

''నాకూ తెలీదు''

ఇంతలో అతని దృష్టి అటుగా వెళ్తున్న మాథ్స్ లెక్చరర్ రమణ మీద పడింది.

''హలో రమణగారూ. ఒకసారిలా రండి''

కాలేజీలో రౌడీ గ్యాంగ్‌గా పేరొందిన ఆ స్టూడెంట్స్ దగ్గరికి వచ్చాడు రమణ, మనసులోనే భయపడుతూ.

''సార్. చిన్న డౌటు''

''అడగండి''

''అదిగో. అటుగా వెళ్తున్న ఇందిరగారిని చూశారా? ఆవిడ కొలతలు చెప్పాలి మీరు''

''సారీ బాబూ. దయచేసి యిటువంటి డౌట్సు మాత్రం నన్నడక్కండి. నన్ను వదిలెయ్యండి'' అంటూ వెళ్లిపోబోయాడు.

''సార్.. సార్ ఆగండి. మీరు మాథ్స్ లెక్చరర్ గాబట్టి మిమ్మల్నడిగాం. చెప్పండి సార్''

''మాథ్స్ లెక్చరర్ని గాబట్టే చెప్పలేకపోతున్నాను. ఏ టైలరో అయి వుంటే చెప్పేవాణ్ని. మీకూ, మీ డౌట్లకూ ఓ నమస్కారం'' అంటూ వేగంగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు రమణ.

విజయ్ పకపకా నవ్వసాగాడు. అతని స్నేహితులు కూడా అతనితో జత కలిపారు. తరువాత వాళ్ళు క్లాసురూము వైపు నడవసాగారు. కారిడార్‌లో ఇందిర వాళ్ళకు ఎదురైంది.

''ఎందుకు లేదురా. నీకంత ఆశగా ఉంటే చెప్పు. నేను ఆ అదృష్టం కలిగిస్తాను.''

''నిజంగా''

''ఛాలెంజ్... రేపు ఉదయం మనం కూర్చునే బండ దగ్గరికి ఇందిర రాగానే నేను నీ మోటారు బైక్ పై నుంచి ఆమె పైట లాగుతాను. మీరు రోడ్డుపైన నిలబడి ఆమె అందాల్ని చూసి ఆనందించండి. అందం చూడవయ్యా, ఆనందించవయ్యా''

''మేడంకు కోపం వచ్చి అరిస్తే''

''పొరబాటుగా హేండిల్‌కు తగిలి అలా అయిందని చెప్తాను''

''నువ్వు రేపు చేయబోయే 'రేపు' కోసం ఎదురు చూస్తూ ఉంటాను'' సురేష్ అన్నాడు.

మరుసటి రోజు ఉదయం ఇందిర గేటు దాటి లోపలికొస్తూంటే విజయ్ మోటర్ బైక్ స్టార్ట్ చేసి సిద్ధంగా ఉంచుకొన్నాడు. ఆమె వాళ్ళు కూర్చునే బండ దగ్గరికి రాగానే ప్రక్క నుంచి దూసుకొచ్చి కుడి చేత్తో ఆమె పైటను లాగబోయాడు. అయితే బండి శబ్దం విన్న ఇందిర కాస్త ప్రక్కకు జరగడంతో అతని చేయి ఆమె పైటను అందుకోలేకపోయింది. సరిగ్గా అప్పుడే అతని బైక్ బేలన్స్ తప్పి అక్కడ కుప్పగా పోసి ఉన్న బండరాళ్ళ మీద పోయిపడ్డాడు. ముఖానికి గాయాలయ్యాయి. నుదురు నుంచి ధారగా రక్తం కారసాగింది. అతని స్నేహితులు అతన్ని ఆటోలో తీసుకెళ్ళి హాస్పిటల్‌లో చేర్పించారు.

★ ★ ★

''కల చెదిరింది. కథ మారింది. కన్నీరే మిగిలింది'' సురేష్ పాట పాడసాగాడు.

''ఛ.. నోరు ముయ్యి. అలాంటి పాటలు నా ముందు పాడకు'' విజయ్ విసుక్కున్నాడు.

''మరే పాట పాడను? అందమైన నీ ముఖం యిలా మచ్చలతో నిండిపోయింది''

''నాకూ ఎంతో బాధగా ఉంది. అద్దంలో నా ముఖం చూసుకోలేకపోతున్నాను. అయితే డాక్టరుగారు కొద్దిరోజుల తర్వాత అవి పోతాయని చెప్పారు''

''ఇదంతా ఆ ఇందిర వల్ల వచ్చింది''

''అవును. ఆమె అలా జరగకపోయివుంటే మన ప్లాను సక్సెస్‌ఫుల్‌గా అమలుపరచి ఉండేవాడిని. అవునూ ఆమె భర్త ఎలా ఉన్నాడు?''

''ఎలా అంటే?''

''నేను పైట తాకబోతేనే హాస్పిటల్ పాలయ్యానే. మరి ఆమెను తాకిన అతడు ఈపాటికి స్వర్గానికి టపా కట్టేసి ఉండాలే''

ఇంతలో వాళ్ళకు అటుగా వెళ్తున్న ఫిజిక్స్ లెక్చరర్ కనబడ్డారు.

''హలో వినోద్‌గారూ. ఒక్క నిముషం''

''చెప్పండి''

తనకొచ్చిన సందేహాన్ని ఆయనతో చెప్పాడు విజయ్.

''చెప్పండి. ఇంకా వాడు బ్రతికే ఉంటాడంటారా?''

విజయ్ చెంప ఛెళ్ళుమంది. అతని స్నేహితులు మెల్లగా జారుకున్నారు.

''కాలేజీల్లో లెక్చరర్లు మీరు సినిమాల్లో చూసే లెక్చరర్ పాత్రలు అనుకొంటున్నారా? ఖబడ్దార్. నీకు తలకు గాయమై ఎంతో రక్తాన్ని పోగొట్టుకొని హాస్పిటల్‌లో చేరితే నిన్ను చూడటానికి నీ స్నేహితులెవరూ రాలేదు. ఎందుకో తెలుసా? నువ్వు ఛస్తే తమ మీదికొస్తుందని. నీకున్న మంచి పేరు వల్ల యింకే స్టూడెంటూ అటువైపు కూడా తొంగి చూడలేదు. నేనూ, ప్రిన్సిపాల్‌గారు నీ గురించి ఆందోళనపడుతూంటే ఇందిరగారు వచ్చారు. అతి కొద్దిమందికే ఉండే బ్లడ్ గ్రూప్ నీదని, అది ఊర్లో ఉన్న ఏ హాస్పిటల్‌లో స్టాక్ లేదని, ఆలస్యమైతే నీ ప్రాణానికి ప్రమాదమని తెలుసుకొని తన బ్లడ్ గ్రూప్ కూడా అదేనని చెప్పి, నువ్వు తనను అవమానించబోయావని తెలిసి కూడా తను రక్తదానం చేసి నీ ప్రాణాలు కాపాడింది. రక్తం పంచిచ్చే వాళ్ళను మానవ భాషలో 'తల్లి' అంటాము. నువ్వో మనిషివే అయివుంటే ఆమె గురించి యిలా మాట్లాడి

ఉండవు. మంచి చెప్పే అలవాటు లేని యిలాంటి స్నేహితుల వల్ల నీకు నిజం తెలిసే అవకాశం కూడా లేదు. ఇక ఇందిరగారి భర్త గురించి అడిగావు. అటువంటి కరుణామూర్తి భర్త ఆరోగ్యంగానే కాదు, ఆనందంగా కూడా ఉంటాడు. నువ్వు జాలిపడవలసింది నీ కాబోయే భార్య గురించే. నీలాంటి నికృష్టుడికి భార్య అవబోతున్నందుకు ఆమె గురించి జాలిపడు''

వెళ్ళిపోతున్న వినోద్‌ని చూస్తూ ఆలోచిస్తూండిపోయాడు.

'ఇందిర మేడమ్ తనకు రక్తదానం చేశారా? ఛ. ఏం మనిషి తను? వినోద్ సార్ అన్నట్టు తను అసలు మనిషే కాదు. అయితే తనకు ఈ విషయం యింతవరకూ ఎవరూ చెప్పలేదే? ఈ విషయం నిజమో కాదో ఆ డాక్టరునే అడిగి తెలుసుకోవాలి' అనుకొన్నాడు.

★ ★ ★

''నమస్తే డాక్టర్''

''హలో నమస్తే. హౌ ఆర్ యూ? ఎనీ ప్రాబ్లం?''

''ప్రాబ్లం కాదు డాక్టర్. నేను హాస్పిటల్‌లో చేరినప్పుడు నాకెవరైనా రక్తదానం చేశారా?''

''అవును''

''ఎవరు వాళ్ళు?''

''ఎవరైతే ఏం లే? విషయం తెలియగానే యిచ్చారు. నీ ప్రాణం నిలిపారు''


''ఆవిడ ఇందిరా మేడమ్ గారేనా?''

''నీకెలా తెలిసింది ఆ విషయం''

''వినోద్ సార్ చెప్పారు. మరి నా హాస్పిటల్ బిల్లు ఎవరు పే చేశారు?''

''నీకు తల్లిదండ్రులు లేరని, అతి కష్టంతో, మీ బంధువుల సహాయంతో చదువుకొంటున్నావని మీ ఇందిరా మేడమ్ చెప్పారు. అందుకే నీకు ట్రీట్‌మెంట్ ఫ్రీగా చేశాను''

బాధతో కళ్ళు మూసుకున్నాడు విజయ్.



''విజయ్... ఆర్ యు నాట్ వెల్?''

''నేను పాపాత్ముణ్ణి డాక్టర్. ఆమెను అవమానింపబోయి నేను ఆసుపత్రి పాలైతే తను రక్తమిచ్చి నా ప్రాణాలు కాపాడింది. అయినా బుద్ధిరాక ఆమె భర్త చచ్చిపోయి ఉంటాడని మా ఫ్రెండ్స్‌తో జోక్ చేశాను''

''ఆమె భర్త అంత తొందరగా ఎలా పోతాడు? నీలాంటి వాళ్ళను చావును నుంచి తప్పిస్తాడు కాని''

అర్థం కానట్లు చూశాడు విజయ్.

''ఇందిర నా భార్య''

నోట మాట రానట్టు కూర్చుండిపోయాడు విజయ్. సహనం, క్షమాగుణం, సేవానిరతి ఆ దంపతుల సహజ లక్షణాలైతే.. వాటిని చవిచూసిన తను, తన లక్షణాలను మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలుసుకొన్నాడు.

''నన్ను క్షమించండి డాక్టర్'' కళ్ళనీళ్ళతో అన్నాడు విజయ్.

''బాగా చదువుకొని ఉత్తమ పౌరుడిగా తయారవు. నువ్వు నాకు ఇచ్చే ఫీజు అదే. గాడ్ బ్లెస్ యూ''

చిరునవ్వుతో ఆశీర్వదించాడు డాక్టర్ ఆనంద్.

✤

**సి.ఎన్.చంద్రశేఖర్**